

దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు 8


# కక్షి దారులకు సత్వర న్యాయం అందాలి

**- నూతన కోర్టు భవన సముదాయం నిర్మాణంకు భూమి పూజ చేసిన రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్, హై కోర్టు న్యాయమూర్తులు**

**- రాజ్యాంగ హక్కులు రక్షించాలి**

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ఎన్.వి.శ్రావణ్ కుమార్**





**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** కక్షిదారులకు సత్వర న్యాయం అందాలని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని న్యాయవాదులు, న్యాయ మూర్తులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మహబూబ్‌నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 81 కోట్ల రూ.ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయం కు ఆయన హై కోర్ట్ న్యాయ మూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి, జస్టిస్ టి.మాధవి,జస్టిస్ నందికొండ నర్సింగరావులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం 2 ఎకరాల 5 గుంటల స్థలంలో సరిపోని విధంగా ఉందని, నూతన కోర్టు భవన సముదాయం విశాలంగా నిర్మించాలని ప్రభుత్వం 14 నవంబర్ 2024 లో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 10 ఎకరాల 5 గుంటల స్థలంలో జిల్లా కేంద్రంలో పాలమూరు యూనివర్సిటీ కి దగ్గర బండమీదిపల్లిలో 81 కోట్ల రూ.లతో స్టిల్ట్ తో కలిపి జి౦3న10౦2 కోర్టుల భవనం శనివారం శంకుస్థాపన చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ భవనంను 24 నెలల కాలంలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని,వ్యవసాయం జీవనోపాధిగా, పట్టణీకరణతో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టుకు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. 30 నవంబర్ 2025 నాటికి మహబూబ్ నగర్‌లో 18446 కేసులు పెండింగ్‌లో నున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పన తో కోర్టులు పెండింగ్ కేసులు తగ్గించే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 16, జడ్చర్లలో 3 కోర్టులు 19 కోర్టులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 293 మంది సిబ్బందికి గాను 252 మంది ఉన్నట్టు వెల్లడించారు. జిల్లాలో 504 మంది అడ్వకేట్ లు ఉండగా,35 మంది మహిళా అడ్వకేట్ లు ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. జిల్లాను కలెక్టర్,ఎస్.పి.,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహిళలు కావడం గొప్ప విషయమని తెలిపారు. హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన కోర్టు భవన సముదాయం శంకుస్థాపన చేసుకోవడం కక్షిదారులు, న్యాయ వాదుల చిరకాల కోరిక నెరవేరిన సందర్భంగా వర్ణించారు. పాలమూరు జిల్లా అసలుపేరు రుక్మాపూర్ అని, 1890లో మహబూబ్‌నగర్‌గా మారిందని తెలిపారు. పాలమూరు లో భూముల రేట్లు పెరిగాయి.ఒకప్పటి కరవు జిల్లా అబివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.జిల్లా ప్రజలు ప్రేమ గలవారని అన్నారు. కోర్టలలో పెండింగ్ కేసులు కేవలం న్యాయ అధికారులు, న్యాయవాదుల దే బాధ్యత కాదని, అందరికి బాధ్యత ఉందని అన్నారు. హై కోర్ట్ లో 27 నుండి 42కు న్యాయ మూర్తులు పెరిగి నప్పటికీ 2,33,000 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. జిల్లా కోర్టు 18,446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. అమెరికాలో 97 శాతం కేసులు ట్రయల్ కు వెళ్లవని, అప్పీలేట్ కోర్ట్ కు వెళ్ళే కేసులు కేవలం ఒక శాతం మాత్రమేనని తెలిపారు. ప్లీ బార్గైన్ చేస్తారని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు తగ్గించుకోవాలి న్యాయవా దులు కమ్యూనిటీ పెద్దలకు మధ్యవర్తిత్వం శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశ పూర్తి చేసినట్లు, రెండవ, మూడవ దశ పూర్తి చేయాలని అన్నారు.కేసులు పెండింగ్ సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటే ప్రజలు వ్యవస్థ పై విశ్వాసం కోల్పోతారని తెలిపారు .ఇటీవల జూనియర్ సివిల్ జడ్జి లకు 150 మందికి నియామకంకు నోటిఫికేషన్ వేస్తే 49 మంది మాత్రమే ఎంపిక అయ్యారని తెలిపారు. జూనియర్ లు సీనియర్ లను గౌరవించాలి పని నేర్చుకోవాలని అన్నారు. జిల్లా నుండి జూనియర్ సివిల్ జడ్జిలు కనీసం 25 మంది ఎంపిక కావాలని తెలిపారు రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి మాట్లాడుతూ కేసుల సంఖ్య పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని, భూ తగాదాలు ఉదాహరణగా పేర్కొన్నారు. గతంలో కోర్టుకు కు వెళ్లాలంటే ఆలోచించే వారని, నేడు కోర్ట్‌కు వెళితే పరిష్కారం లభిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లీగల్ ఎయిడ్,లోక్ అదాలత్ లు వంటి సంస్థలు కారణమని అన్నారు. సమాజంకు లాయర్‌లు ముఖ్యమని, కుటుంబ, రాజకీయ, తగాదాలకు న్యాయవాదులు సలహా ఇస్తారని, జడ్జికి, కక్షి దారునికి న్యాయవాది సంధానకర్తగా ఉంటారని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం మౌలిక వసతుల కల్పనలో స్వీకరించాలని అన్నారు పేరు, ఆస్తులు సంపాదించారని, వచ్చేతరంకు సరైన గైడెన్స్ ఇవ్వడం లో వెనకబడి ఉన్నామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జస్టిస్ టి.మాధవి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నా పుట్టినిల్లు, మెట్టినిల్లు అని తెలిపారు. జిల్లా ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉన్న జిల్లా పాల లాంటి మనస్సు ఉన్న ప్రజలు జిల్లా ప్రజలు అని ఆమె అన్నారు.

మిగతా 2లో

## 43వ జాతీయ పెన్సనర్ల దినోత్సవం వేడుకల హాజరైన ఎమ్మెల్యే

**- విశ్రాంతి ఉద్యోగాలు భవనం ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరిస్తాం**




**గద్వాల సూర్యప్రతినిధి:** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ నందు విశ్రాంతి ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 43 వ జాతీయ పెన్సనర్ల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ ఉన్న మీరంతా నా తండ్రి సమానులు విశ్రాంతి ఉద్యోగాలు అని భవన నిర్మాణం అన్ని విధాలుగా ఏర్పాటు చేసే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా విశ్రాంతి ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలు గతంలో గత ప్రభుత్వం మాజీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి విశ్రాంతి ఉద్యోగాలకు కర్నూల్ ఆస్పత్రిలో చికిత్సలు చేసే విధంగా జీవోను కూడా రావడం జరిగింది. ప్రభుత్వం మారడంతో కొంత ఇబ్బంది కలిగింది. ప్రభుత్వంలో కూడా ముఖ్యమంత్రి దృష్టికి

మిగతా 2లో

## మొక్కజొన్న కేంద్రాల్లో దోపిడీ

**- ఆన్లైన్ నమోదు చేయడంలో ఇబ్బందులు**





**సూర్య వండవెల్లి న్యూస్ :** అరుకాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరను కల్పించడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకునేందుకు రైతులకు అనేక దోపిడీతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రైతులకు సౌకర్యాలు లేక అసౌకర్యాల మధ్యనే కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయి. రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో. బస్తాకు 51 కేజీ 300 గ్రాములు చొప్పున తూకం వేసి హమాలి క్వింటాలకు 65 రూపాయలు చొప్పున కాళీ బస్తా ఇవ్వడానికి ఒక రూపాయి వసూలు. ప్రతిదానికి. రైతు నుంచి దోపిడీ చేస్తున్నారు అధికారులు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు కొనుగోలు కేంద్రాల్లో కొనసాగిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. తేమ శాతము లేదని ఆన్లైన్ నమోదు చేసుకోవడానికి చేతి ఫింగర్స్ సరి చేయడానికి ఎక్కువ సమయం తీసుకోవడంతో రైతులు గుంపులు గుంపులుగా చేరి నిరీక్షణతో ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. మహిళా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటూ రాత్రి వేళలో చలికి ఉండలేక పంట ఆ మ్ముకోవడానికి అనేక సమస్యలు ఎదుర్కొం టున్నట్లు వారు తెలిపారు. రైతు మహేశ్వరమ్మ చిన్న తాండ్రపాడు ఫింగర్స్ సరిచేయడానికి ఆన్లైన్ నమోదుకు నాలుగు రోజులు సమయం పట్టిందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాగ అనేకమంది రైతులు ఆన్లైన్ నమోదు చేసుకోవడానికి రోజులు నిరీక్షణ తో వేచి పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతుల ఆవేదన

మిగతా 2లో

## కక్షి దారులకు సత్వర న్యాయం అందాలి

(మొదటి పేజీ తరువాయి)

శ్రమ పడే మనస్తత్వం ఉన్న వారు నాయకత్వంలో ముందు వరుసలో ఉన్న జిల్లా అని పేర్కొన్నారు 1833 లో నిర్మాణం చేసుకున్న ప్రస్తుత భవనం 1951లో జిల్లా కోర్టుగా ఏర్పడినట్లు తెలిపారు. మౌలిక వసతులకల్పనతో ఒకవిశ్వాసం ,ధైర్యం వస్తుంది అన్నారు. సాంకేతిక ప్రగతిని ఎంత వరకు ఉపయోగించుకోవాలో అంతవరకే ఉపయోగించుకోవాలని అన్నారు. కృత్రిమమేధ ఏఐ.టూల్‌గానే ఉపయోగించాలి సమాధానం కు కాదని అన్నారు. జస్టిస్ నందికొండ నర్సింగ రావు మాట్లాడుతూ కేసులు పెరగడం కక్షిదారులు పెరిగారని, కోర్టులు పెరగడం, వసతులు తగ్గడం,ఇరుకు గదులలో పని చేయడం జరుగుతుందని అన్నారు న్యాయ కార్యదర్శిగా బిల్డింగ్ కమిటీ సభ్యునిగా కోర్టు నూతన భవనానికి 10 ఎకరాల 5 గుంటల స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. నేడు శంకుస్థాపనకు రావడం సంతోషం కలిగిందని అన్నారు శుభ పరిణామం అన్నారు. ఆర్%ఢ%బి శాఖ ద్వారా భవనం త్వరగా నిర్మాణం అయ్యేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగ రావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ చైర్మన్ అనంత రెడ్డి,ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 43వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం వేడుకల హాజరైన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లి విశ్రాంతి ఉద్యోగస్తులకు కర్నూల్ లో రాయచూరు లో హెల్త్ కార్డు ద్వారా వారికి ఆరోగ్యకరమైన సమస్యలను పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగస్తులకు పెన్షన్ దారులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, గద్వాల జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ నరహరి గౌడ్, శ్రీను ముదిరాజ్, విశ్రాంతి ఉద్యోగస్తులు సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యవర్గం సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం



**మల్దకల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని నాగరాజు శర్మ స్వగృహంలో శనివారం శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని వేద పండితులు ప్రసన్న చారి వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదీరేంద్ర దాస్ మధుసూదనా చారి రవిపట్వారి అరవిందరావు బాబురావు వెంకోబారావు మనసాని నాగరాజు సురేందర్ పటేల్ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తెచ్చిన కొత్త చట్టంతో ఉపాధి కూలీలకు నష్టం



**గండీడ్ మేజర్ న్యూస్:** కేంద్రం తెచ్చిన వీబీ-జీరామ్ జీ చట్టం 2025 రద్దుచేసి 2005 సంవత్సరం నుండి అమలులో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ గండీడ్ మండలం కోఆర్డినేటర్ జి.జ్యోతి, తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.నాగన్న, తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బద్దుల రాజు ఆధ్వర్యంలో గండీడ్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తహసిల్దార్ మల్లికార్జున్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర చేస్తుంది అని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి ఒక జాబ్ కార్డు కాకుండా ప్రతి కూలికి ఒక జాబ్ కార్డు తో పాటు 200 రోజుల పని దినాలను కల్పించాలని, లేనిపక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ చట్టంలోని అన్ని హక్కులు అందాలని డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయానికి యోగ్యమైన భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులతో పాటు, కూలీలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో కూడ రాణించాలి

### - పీయూ పిజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ పియు క్రీడలు సూర్య న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని పియు కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27 నుండి 30 వరకు జరిగే క్రీడలలో మొదటి రోజు శనివారం క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించే దానికోసం అదేవిధంగా విద్యార్థులు స్నేహపూర్వకమైన వాతావరణాన్ని మరియు శారీరక దృఢత్వం తో పాటు కలిసిమెలిసి ఉండే దానికోసం క్రీడలు ఎంతో గాని ఉపయోగపడతాయని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలతో పాటు ఇలాంటి క్రీడలను నిర్వహిస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ,ఈ స్ఫూర్తి తో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పీయూ వీఆర్వో డాక్టర్ గాలేన్న, డాక్టర్ రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్, పీయూ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము, రాజేష్ యాదవ్ ఉపాధ్యక్షులు శేఖర్, సాయి అభినయ్, నాయకులు పవన్, దత్తు,రాకేష్, సుధాకర్ రవితేజ, శివ, సురేష్,శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్‌ను సన్మానించినా కాకర్ల భీమయ్య



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బాధ్యత నుండి పదోన్నతి పొంది కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమింపబడ్డ రఘువీర్ యాదవ్ స్వగృహంలో వారి తండ్రిగారైన కురుమన్న సమక్షంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు ఇదే కృషితో వారు జీవితంలో ఎన్నో మరెన్నో పదవులు పొందాలని దానికై అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు ఎప్పటికీ వారి వెంట ఉండాలని దీవించారు సందర్భంగా ఇంటికి వచ్చిన అయ్యప్ప సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య గారిని ఆర్ఎస్ఎస్ జ్యేష్ఠ కార్యకర్త శ్రీ కురుమన్న నుపూలమాలతో సత్కరించారు.

## అర్చక చైతన్య యాత్ర చేసిన ధూప దీప నైవేద్య అర్చకులు





**రాజోలి సూర్య న్యూస్:** ప్రభుత్వం ఇస్తున్న ధూప దీప నైవేద్య స్కీమ్ అర్చకులు పలు అంశాలపై మేమరండం సహాయ కమిషనర్ కు అందచేసారు శనివారం ఉదయం 10గంటలకు మహబూబ్‌నగర్‌లో లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అర్చకులు పాల్గొన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర అర్చక సంఘం అద్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లడుతూ ధూప దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈహెచ్ఎస్ హెల్త్ కార్డు కల్పించాలని అర్చకులకు కనీస వేతనం10000రూపాయల నుండి 35000 రూపాయల వరకు పెంచాలని ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తారీకు లోపల జీతాలు వచ్చేటట్టు చూడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.11 డిమాండ్లతో కూడిన మెమొరాండం అర్చకులు అందరూ సమావేశ సభ దగ్గర నుంచి సహాయ కమిషనర్ ఆఫీస్ వరకు పాదయాత్రగా అర్చకులు చైతన్య యాత్ర చేస్తూ వెళ్లి సహాయ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మండల ఇన్చార్జులు మరియు అర్చక బృందం పాల్గొన్నారు

## సొంత నిధులతో కావాలి కర్‌ను నియమించిన గుడిగండ్ల గ్రామ సర్పంచ్



**మక్తల్ సూర్య న్యూస్** మండల పరిదిలోని గుడిగండ్ల గ్రామ సర్పంచి కే.శ్రీనివాస్ గౌడ్ పరిపాలన సౌలభ్యం కోసం గతంలో ప్రభుత్వం తీసివేసిన కావాలి కార్ల స్థానంలో గ్రామ యువకుడిని నియమించి తన వేతనాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిపి తిరుపతి, బాలకృష్ణ, వై.చంద్రకాంత్. రమేష్ మేకలి రాజు,అశోక్ వెంకటయ్య, హనుమంతు. సుదర్శన్ రెడ్డి వార్డు సభ్యులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బోడోని గుట్ట తాండగ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ రఘునాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న బోడోని గుట్ట తాండ ను జిల్లాలోని ఆదర్శంగా తండాను తీర్చిదిద్దడమే నా లక్ష్యమని సర్పంచ్ రఘు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తండాలో ఉన్న గిరిజనులకునిరంతరం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా అదేవిధంగా తాండాల అభివృద్ధి కొరకు గిరిజనుల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు. తండాలో గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గిరిజనులు గెలిపించినందుకు గిరిజన నాయకులకు, మహిళలకు ,యువకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని చౌదూరులో అక్రమంగా దాడి చేసిన వారిపై శనివారం కేసు నమోదు అయింది.ఏఎస్ఐ జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చౌదూరు గ్రామానికి చెందిన తాదూరి భాగ్యమ్మ(46)అనే మహిళ ఈనెల 19వ,తేదీన తన ఇంటి ముందున్న పూల మొక్కలను అదే గ్రామానికి చెందిన కుమ్మరి సహదేవుడు యొక్క మేకలు వేస్తుండగా భాగ్యమ్మ మేకలను బెదిరించింది.కాగా ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సహదేవుడు అతని భార్య సత్యమ్మలు అదే రోజు సాయంత్రం భాగ్యమ్మ ఇంట్లోకి అక్రమంగా చొరబడి నానా బూతులు తిడుతూ కట్టెలతో దాడి చేయడంతో భాగ్యమ్మకు కమీలిన బలమైన గాయాలు అయ్యాయి.దీంతో భాగ్యమ్మ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నది.తన పైన అక్రమంగా దాడి చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ జనార్దన్ తెలిపారు.

## మొక్కజొన్న కేంద్రాల్లో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తపరిచారు. ప్రతిదానికి పైసా వసూలు చేస్తూ జిరాక్స్ పేపర్లకు. వ్యవసాయ అధికారుల దగ్గర్ల నమోదు చేసుకోవడానికి. కౌలు రైతుకు కౌలు నమోదు పత్రము. నిరీక్షణ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ లో విస్తారంగా మొక్కజొన్నలు కొనుగోలు చేయడంలో అధికారులు. జపం చేస్తున్నానని విమర్శలు ఉన్నాయి. సకాలంలో లారీలు రాకపోవడం వలన తూకాలు వేసిన బస్తాలన్నీ మార్కెట్లోనే నిరీక్షించే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.. పండించిన మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి రైతుకు ఆకలి దా ప్పికలు తప్పడం లేదు. మార్కెట్లో వసతులు లేక సౌకర్యం లేక ఇబ్బందుల మధ్యన కాలం చెల్లిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి అక్షరాల బోర్డు అందజేత



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడి కేంద్రానికి శనివారం స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో తెలుగు వర్ణమాల, అంకెలు, ఆంగ్ల అక్షరాల కలిగిన బోర్డు ను అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు జీవితంలో మొదటి విద్య అంగన్వాడీ కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని శివ కుమార్ తెలిపారు, పిల్లలకు సరైన విద్య అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ అక్షరాల బ్యానర్ బోర్డు ను అందజేసినట్లు శివకుమార్ పేర్కొన్నారు, రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని శివ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, రోహిత్ శర్మ, గణేష్, అంగన్వాడీ టీచర్ ఫాతిమా, వైద్య సిబ్బంది వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, శారా, బాలింతలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## బైక్ మెకానిక్ నుంచి పదో తరగతి విద్యార్థిగా వెంకటేష్

### - జీవితాని మలుపు తిప్పిన సీఆర్‌పి మురళి




**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** ముష్టిపల్లి గ్రామంలో విద్య విలువను చాటే సంఘటన ఈరోజు చోటుచేసుకుంది. పెద్దకారుపాముల కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న సీఆర్‌పి మురళి బడి బయట ఉన్న ఒక యువకుడి జీవితానికి కొత్త దారి చూపించారు. ముష్టిపల్లి గ్రామానికి చెందిన మొలకుంట వెంకటేష్ జీవనోపాధి కోసం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్న వయసులోనే చదువుకు దూరమైన వెంకటేష్‌ను గమనించిన సీఆర్‌పి మురళి, అతడిని మోటివేట్ చేసి చదువు ప్రాముఖ్యతను వివరించారు. సీఆర్‌పి మురళి కృషితో వెంకటేష్‌కు ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి లో ప్రవేశం కల్పించడం జరిగింది. ఇది వెంకటేష్ జీవితంలో ఒక కొత్త అధ్యాయా నికి నాంది పలికినట్టైంది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం పాల్గొని వెంక టేష్‌ను అభినందిస్తూ, విద్య ద్వారా జీవిత లక్ష్యాలను చేరుకోవాలని ప్రోత్సహిం చారు. బడి బాట కార్యక్రమం ద్వారా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి విద్యలోకి తీసుకురా వడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి ఇది ఒక ఆదర్శ ఉదా హరణగా నిలిచింది. విద్య ఉంటేనే భవిష్యత్తు అనే మాటకు ఈ ఘటన నిదర్శనం.

## చేప పిల్లల పంపిణీ



**గోపాలపేట సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమం శని వారం ప్రారంభించారు మండల కేంద్రంలోని శివారులో ఉన్న పెద్ద చెరువు గత్వాచెరువు లలో చేప పిల్లలను గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ జిల్లా ఫిషరీస్ అధ్యక్షులు పుట్టా బాలరాజులు వదిలారు పెద్ద చెరువులో 1,80,000 చే ప పిల్లలు కత్వచారులో 94 వేల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు విడిచిన చేపలలో బొచ్చలు రౌటలు మెరిగలు చేప పిల్లలు విడిచినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ ముందే కోటి నాగేంద్ర గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షులు బాలరాజు ఉపాధ్యక్షులు ఎస్ రాములు సెక్రటరీ కె చంద్రయ్య మత్స్యకార సంఘం డైరెక్టర్లు మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు

# టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు మరియు రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి : ఏ. చిన్నయ్య



**వంగూరు సూర్య న్యూస్ :** టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఏ చిన్నయ్య కోరారు. ఈనెల 28, 29న జనగామలో సమావేశాలు జరుగుతున్న సందర్భంగా సంబంధించిన గోడపత్రికను శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్సిలో యంఈఓ మురళీ మోహనాచారి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిణామాలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం మౌలిక సదుపాయాలు కల్పించడం అదే విధంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ విస్తృత సమావేశాల్లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర విద్యా సదస్సుకి పాఠశాల విద్య సంచాలకులు డాక్టర్ ఇ. నవీన్ నికోలస్ %ఞూూ% గారు వక్తలుగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాజీ %=×% కమిషనర్ మాడభూషి శ్రీధర్ హాజరవుతున్నారని ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంచాయితీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరవుతారని తెలిపారు. కావున ఈ సదస్సులో నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సుధారాణి %ఖీఔఖీ% రాష్ట్ర కౌన్సిలర్ కె. లింగమయ్య యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఈ జంగయ్య ప్రధాన కార్యదర్శి యస్ మల్లేష్ ఉపాధ్యక్షులు వి. దీప జిల్లా నాయకులు కె. సత్యనారాయణ కోశాధికారి కె.తిరుపతి మరియు వివిధ పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విబిజిరాంజి పథకాన్ని రద్దు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**గోపాలపేట సూర్య :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబీజి రాంజీ ఉపాధి పథకాన్ని రద్దు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్తు భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజివికా మిషన్ గ్రామీణ పథకాన్ని రద్దుచేసి మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని కోరారు మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో సిపిఎం వామపక్షాల ఒత్తిడితో పని హక్కుగా చట్టం చేయబడిందని తెలిపారు డిసెంబర్ 18, 2025 న మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు గోల చేసిన పార్లమెంటులో ఆమోదం చేసుకోవడం అన్యాయమన్నారు పేదల కడుపు కొట్టి రాంజీ పథకం తెచ్చారన్నారు ఎంజీ ఎన్ ఆర్ఈజీఏ 2005 చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి 90 శాతం నిధులు ఇచ్చేదని రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు ఖర్చు చేయాలని ఆ చట్టంలో ఉందని గుర్తు చేశారు కానీ నేడు వి బి జి రాంజీ పథకంలో కేంద్రం 60 శాతం నిధులు రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలని పథకంలో మార్పులు చేశారని వివరించారు మొదట రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు ఖర్చు చేశాక కేంద్రం నిధులు ఉపాధికి ఇస్తామని ఈ పథకంలో పేర్కొనడం ఉపాధి హామీని పూర్తిగా రద్దు చేయడమే తప్ప ఇంకోటి కాదని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం రేవంత్ రెడ్డి విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని కోరారు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనికి సంబంధం లేని విధంగా పథకాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వంపై నోటిఫై చేసిన గ్రామాల్లో మాత్రమే ఉపాధి పని ఉంటుందని గ్రామపంచాయతీలకు ఎలాంటి అధికారం లేకుండా చేసిందని అన్నారు కావున గ్రామపంచాయతీలు విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పాత పథకాన్ని కొనసాగించాలని తీర్మానాలు చేయాలని కోరారు ధర్నా అనంతరం తహసిల్దార్ తిలక్ రెడ్డి కి వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీ సంఘం నాయకులు బాలమ్మ శయ్య శ్రీరాములు రాజన్న ఆంజనేయులు చెన్నమ్మ నిరంజన్ అమ్మ కమలమ్మ శాంతమ్మ లక్ష్మీ సాయిలు చిన్న ఘటన కురుమయ్య గొల్ల తిరుపతయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# శనాయిపల్లి గ్రామ పంచాయతీకి శిథిల' కష్టాలు, సిబ్బందికి ప్రాణసంకటంగా మారిన భవనం



**రేవల్లి సూర్యన్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్నాయి, గ్రామీనికి వచ్చే పాలకులు కొత్త హామీలు ఇస్తున్నారు, కానీ ఆ గ్రామానికి మాత్రం గ్రామ పంచాయతీ భవన కష్టాలు తీరడం లేదు. 2018లో కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడి 7 ఏండ్లు గడుస్తున్నా, మండలంలోని శనాయిపల్లి గ్రామా పంచాయతీ కి నేటికి సొంత భవనం లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం గ్రామంలోని పాడుబడ్డ పాత పాఠశాల భవనంలోని సిబ్బంది కార్యకలాపాలు సాగుతుండటం తో అటు సిబ్బంది, ఇటు ప్రజల పరిస్థితి ప్రాణసంక టంగా మారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడపాల్సివస్తోంది. గతంలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు కొనగిన ప్రభుత్వ పాఠశాల భవనానన్ని, 2018లో కొత్త పంచాయతీ ఏర్పడ్డాక తాత్కాలిక కార్యాలయంగా మార్చారు. పాఠశాల విద్యార్థుల కోసం కొత్త భావన నిర్మించిన పాలకులు, పంచాయతీ కార్యాలయానికి మాత్రం నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వయించారని గ్రామాస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్న భవనం పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. గోడలు నిలువున పగులు ఇచ్చి ఏ క్షణంలో కూలుతాయో తెలియని పరిస్థితిలో ఉన్నాయి. వర్షం వస్తే చాలు పైకప్పుడు నుంచి నీరు కారుతు అందులో ఉన్న గ్రామ రికార్డులు తడిసి ముద్దవుతున్నాయి. ఎంతో విలువైన సమాచారం కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా గ్రామ పంచాయ తీకి సొంత భవనం నిర్మించాలని గ్రామస్తులు, నాయ కులు కలిసి అధికారులకు పలుమార్లు వినతలు అందజేసినా, కేవలం హమీలతోనే కాలయాపన చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఏదైనా అవాంఛనీయ దుర్ఘటనలు జరగక ముందే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించా లని నూతన సర్పంచ్, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే నిధులు మంజూరి చేసి, శనాయిపలల్లి గ్రామంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన నూతన సొంత పంచాయతీ భవనాను నిర్మించాలని కోరుతున్నారు

**IN THE COURT OF HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE**
**At: Mahabub Nagar**
S.O.P. No. 6 of 2025
Between:
Kotte Nagamani And Others ….Petitioners
And
Piccadilly Sugar and other Allied Industries Ltd. And Others …Respondents

**NOTICE**

**8. Whom so ever its concerned**
The above said Succession Original Petition is filed by the above named petitioners i.e. Kotte Nagamani and 3 Others against the Respondents i.e. Piccadilly Sugar and Other Allied Industries Limited and others for Succession of the Securities and Debts of his husband by name Sri KVS Chalapathi Rao who died intestate. As such it is Notified through this Paper publication that any individuals, firms, companies, banks, organizations, Government or private sector bodies and any or all other interested parties if objections/claims shall make representation on 09th, January, 2026 at 10.30 AM before the Honourable Principal Senior Civil Judge, Mahahbubnagar otherwise matter will be decided on merits as per law by the Honourable Court.

**D. BHAVANI PRASAD**
Advocate
1-376/1, Ranga Rao Thota,
Badepally, Jadcherla,
Contact: 8522999979

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ శారద రమేష్ నాయక్



**కోయిల్ కొండ సూర్య న్యూస్:** కోయిలకొండ మండలం గంగ్యా నాయక్ తండాలో గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్ శనివారం నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులంతా నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రెల, మేకల కాపరుల యజమానులు తమ జీవాలకు నట్టల మందులను తాపు కోవాలన్నారు. గ్రామ సర్పంచ్ శారదా రమేష్ నాయక్, ఉప సర్పంచ్ మాణిక్ బాయ్ రాములు అభంగ పట్టణం పశుసంవర్ధక శాఖలైవ్ స్టాక్ అధికారి జయప్రద ను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏడు, ఎనిమిది, పదహారు వార్డులలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మి, గోరటి శ్రీనివాసులు, మబ్బు రామరాజు, చిత్తారి శ్రీనివాసులు, నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రావుల చెన్నకేశవులు, గణేష్, రామకృష్ణ, సైదులు, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కాలనీవాసులు ఉన్నారు.

## నూతన సర్పంచులను సన్మానించిన బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్



**కొత్తకోట రూరల్ సూర్య:** స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో భాగంగా కొత్తకోట మండలంలో వివిధ గ్రామాల వారిగా నూతన సర్పంచులను ఘనంగా సన్మానం చేసిన గౌనికాడి రాములు యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీ దేవరకద్ర బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు 1. మండ్ల రాములు నాయుడు ( వడ్డేవాట గ్రామం) సర్పంచ్ 2. కాట్రావత్ జయశ్రీ ం రాజు నాయక్ (ఈదుల బావి తాండ గ్రామం) సర్పంచ్ 3. రామ్ లాల్ నాయక్ (వడ్డేవాట తాండ గ్రామం) సర్పంచ్ 4. శంకర్ నాయక్ (వడ్డేవాట తండా) ఉప సర్పంచ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ %డ% బీసీ కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు కొత్త గంగాధర్ ముదిరాజ్, విజయ్ కుమార్, రామకృష్ణ యాదవ్, శివశంకర్ యాదవ్, గార్దుల నాగరాజు యాదవ్, ఉల్లెకాని వెంకటేష్ యాదవ్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాల్లో నేడు అంతరాయం : ఏఈ శాంతన్ తేజ

**తెలకపల్లి సూర్యన్యూస్:** మండలపరిధిలోని గోలగుండం పెద్దూరు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గ్రామాలకు ఆదివారం సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ శాంతన్ తేజ తెలిపారు, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు 33 కెవి లైన్లో ఏ బి స్విచ్ ఏర్పాటు చేరినట్టు ఏ ఈ పేర్కొన్నారు, వ్యవసాయ బోర్లకు త్రీఫేస్ సమయంలో అంతరాయం ఏర్పడితే అది సాయంకాలం సింగిల్ ఫేస్ టైంలో కలపబడును, వినియోగదారులు ఈ విషయమై సహకరించాలని ఏఈ కోరారు.

# యాసంగి ప్రారంభమైన రైతన్నకు భరోసా ఏదీ..?

### - పెట్టుబడి సాయం ఊసే ఎత్తని కాంగ్రెస్ సర్కార్
### - భరోసా ఇస్తారో ఇవ్వరో అని రైతుల్లో ఆందోళన



**కృష్ణ సూర్యన్యూస్:** యాసంగి సీజన్ మొదలై రైతులు సాగు సిద్ధమైనా ఇప్పటి వరకు రైతు భరోసాపై అన్నదాతలకు ప్రభుత్వం భరోసా ఇవ్వకపోవడం రైతులు పెట్టుబడి సాయం కోసం నానా అవస్థలు పడుతున్నారని బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మండిపడ్డారు. శనివారం పత్రిక సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పెంచి ఇస్తామని చెప్పి గత యాసంగిలో పాత రైతుబంధు మాత్రమే ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుని, తర్వాత సీజన్లో పెంచిన రైతు భరోసాలో కోతవిధించి రైతులకు ఇచ్చిందే తప్పహామీని ఆదమరచారన్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుత యాసంగి సీజన్కు సంబంధించిన రైతు భరోసా ఇవ్వడంలో కాలయాపన చేస్తుండటంపై రైతులు సర్కార్ తీరు పై అసంతృప్తితో రగులుతున్నారన్నారు అసలు రైతు భరోసా ఇస్తారో ఇవ్వరో అనే ఆందోళనలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నాడని వాపోయారు. సాగు భూములు లెక్కలు తెలుస్తామని రెండేళ్లలో సుమారు నాలుగు దఫాల రైతుబంధు ఎగ్గొట్టిన ఈ అసమర్థత ప్రభుత్వం రైతులపై చిత్తశుద్ధి లేదన్ని విమర్శించారు. చాలామంది రైతులు సాగునీటి సౌకర్యాలు లేక వర్షం పై ఆధారపడి పత్తి ,కంది మొక్కజొన్న, ఆముదం పలు వర్షధార పంటలు వేస్తారు. కానీ ఈ ఉపగ్రహాల చిత్రాల ద్వారా పంటలు పరిశీలించి వారికే రైతు భరోసా వేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించటంపై వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతన్నలు లబోదిబోమంటున్నారు. గతంలో వ్యవసాయ యోగ్యమైన భూములకి రైతు భరోసా ఇస్తామన్ని ఈ యాసంగిలో శాటిలైట్ మ్యాపింగ్ తో సాగు భూమి చిత్రాలను గుర్తించి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఖాతాలో నగదు జమ చేస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ మెలిక పెట్టడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా ఈ శాటిలైట్ సర్వే సరిగా చేయకపోతే రైతు భరోసా పైసల్లో కోతపడుతుందేమోనని చాలామంది రైతుల్లో భయం, ఆందోళన వెంటాడుతుంది. కాబట్టి కాంగ్రెస్ సర్కార్కు ఈ రాష్ట్ర రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి మెలిక పెట్టకుండా యాసంగిలో పెట్టుబడి సహాయంగా వెంటనే రైతులందరికి వారి వారి ఖాతాలో నగదు జమ చేయాలని బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల్లో చిచ్చు పెడుతున్న అక్రిడేషన్ పాలసీ

### - జిల్లా కలెక్టరేట్ వద్ద టీయుడబ్ల్యూజే భారీ ధర్నా





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన అక్రిడేషన్ విధానం జర్నలిస్టుల మధ్య విభజన తెచ్చేలా ఉందని ఆరోపిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు - ఎచ్143 సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం భారీ ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వ హించారు. జర్నలిస్టులను రెండు రకాలుగా విభజించి, వివక్ష చూపేలా ఉన్న జీవోను వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా నిలుస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరి స్తోందని మండిపడ్డారు. కొత్త అక్రిడేషన్ పాలసీ వల్ల అర్హు లైన అనేకమంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇది జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీసే కుట్ర అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పాత పద్ధతిలోనే అక్రిడేషన్లు ఇవ్వ కపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ శ్రీను కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నార

# సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్



**మక్తల్ సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్ర స్కూల్ తాన్ సింగ్గేమ్స్ నిర్వహణ కార్యదర్శి ఉషారాణి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి జి, శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి, గోపాలం రిటైర్డ్ పిఈటి ఆధ్వర్యంలో ఈనెల 27న శనివారం ఉదయం 10 గంటలకు మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 బాల బాలికలకు (బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు) సైక్లింగ్ రోడ్ స్పీడ్ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ రాజ్ పురోహిత్, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం జెండా ఊపి సైకిల్ పోటీలను ప్రారంభించారు. ఈ సైకిల్ పోటీలలో నారాయణపేట, మహబూబ్నగర్ ,వనపర్తి జిల్లాల బాలబాలికలు 130 మంది పాల్గొన్నారు బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని ఈనెల 28 నుండి 30 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, పిడి,పిఈటిలు, విష్ణువర్ధన్ ,మీనా కుమారి, రేణుక ,స్వరూప, శ్రీవాణి, అవంతి , మంజుల, పూజ, జానకిరామ్, మల్లేష్, గిరి, మెడికల్ సిబ్బంది డాక్టర్ వినోద్ కుమార్ ,నాగమ్మ, అరుణ, జయసుధ, పద్మ పాల్గొన్నారు.మిగతా వివరాలకు క్రింది నెంబర్ ను 7702713139 సంప్రదించగలరు

## యాదవ ప్రజా ప్రతినిధులను ప్రోత్సహిద్దాం



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన యాదవ ప్రతినిధులను, పోటీ చేసిఒడిన వారిని మరింత ప్రోత్సహిద్దామని నారాయణపేట జిల్లా యాదవ మహాసభ తీర్మానించింది. శనివారం అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు జి బాలప్ప యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో నూతనంగా ఎన్నికల బరిలో నిలబడిన మన యాదవ బంధు మిత్రులం దరికీ గెలిచిన, ఓడిన అందరికీ సన్మాన సభ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది.. ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్ ,జిల్లా కోశాధికారి గోపాల్ యాదవ్ , మినస్పురం కేశవులు , శాసమ్మల బాలప్ప , దత్తు యాదవ్ ,రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చిన్నయ్య యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు యాదవ్ , యువత పట్టణ అధ్యక్షులు మణి వర్ధన్ యాదవ్, అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ రవీందర్.. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలి

### - వార్డు సభ్యుడు సభావట్ రవీందర్ నాయక్‌ను ఆశీర్వదించి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**బాలానగర్ సూర్య :** శభాష్ రవీందర్ నీకు మంచి భవిష్యత్ ఉంది రాబోయే రోజుల్లో మరిన్ని పదవులను చేపట్టాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ చింతకుంట తండాకు చెందిన సభావట్ రవీందర్ నాయక్ ను ఆశీర్వదించి సన్మానించారు ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో చింతకుంట తండా గ్రామ పంచాయతీ లో రెండో వార్డు సభ్యులుగా రెండవ సారి గెలుపొందిన రవీందర్ నాయక్ శనివారం జడ్చర్ల పట్టణంలోని ఎర్ర శేఖర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు, ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ రవీందర్ నాయక్‌కు పలు సూచనలు చేశారు గ్రామంలో అందరినీ సమాన దృష్టితో, ప్రజా సేవతో వార్డులోని సమస్యలు తీర్చి, యువతను, మహిళలు మరియు వృద్ధులపై ప్రత్యేక దృష్టి వహించి వారి సమస్యలు పరిష్కరించాలని. తాగునీరు, పారిశుధ్య వ్యవస్థను అందుబాటులో ఉంచాలని, విద్యను పటిష్ట పరచాలని, చెడు దారిలో వెళ్లకుండా యువతను సన్మార్గంలో నడిపేందుకు కృషి చేయాలని నేటి సమాజానికి అనుకూలంగా సాంకేతికపరమైన అవసరాలను సమకూర్చుకోవాలని రాబోయే ఎన్నికల వరకు చింతకుంట తండాలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజల ప్రేమాభిమానాలను గెలవాలని, మానవ సేవయే మాధవ సేవగా భావించి నీ యొక్క విధులను నిర్వహించాలని సూచించారు అలాగే తన వంతు సహాయ సాకారాలు నీకు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ భరోసాను ఇచ్చారు.

## ముదిరాజ్ సర్పంచులకు ఘనంగా సన్మానం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** ఇటీవల జరిగిన ఎన్నికలలో మండలంలోని ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి సర్పంచులుగా గెలుపొందిన అభ్యర్ధులకు శనివారం జడ్చర్ల లోని చెన్నారెడ్డి గార్డెన్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముదిరాజ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మండల ఏఎంసీ చైర్మన్ హరలింగం ముదిరాజ్,అందే బాబయ్య ముదిరాజుల సమక్షంలో పోమాల సర్పంచ్ కవిత నరేష్, అమ్మాపూర్ సర్పంచ్ రవణీల సుమన్,ఇప్పటూర్ సర్పంచ్ రవి కిరణ్,కామారం సర్పంచ్ వెంకటేష్,పల్లెగడ్డ సర్పంచ్ బాలరాజ్,కూచూర్ సర్పంచ్ సుమతి రవి,మల్లారెడ్డిపల్లి సర్పంచ్ తోటరాములు లను జిల్లా ముదిరాజ్ సామాజిక వర్గ పెద్దలు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్న పసుపుల సర్పంచి నర్మద రవి కుమార్ గౌడ్



**సూర్య మరికల్ న్యూస్:** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు తమ తమ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుక వెళ్ళటానికి ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా మరికల్ మండలం పసుపుల గ్రామం నూతన సర్పంచి నర్మద రవి కుమార్ గౌడ్ సర్పంచిగా గెలిచిన రోజు నుంచి గ్రామంలో రోజు ఒక వార్డ్ (వీధిని) ను సందర్శించి, పరిశీలించి, స్వయంగా తమ గ్రామ పారిశుద్ధ కార్మికుల చేత చెత్తా,చెదారాన్ని క్లీన్ చేయించడంతో పాటు, మురుగు కాలువలను పూడిక తీస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచి నర్మద రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ మరికల్ మండలంలో పసుపుల గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జీవోతో జర్నలిస్టులకు ఎలాంటి నష్టం లేదు

### - టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి



**నారాయణపేట, జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నూతన అక్రెడిటేషన్ జీవో వృత్తిపరమైన జర్నలిస్టులకు ఎలాంటి నష్టం కలిగించేదిగా లేదని, దీనిపై కావాలని జరుగుతున్న దుష్ప్రచారాలను జర్నలిస్టులు విశ్వసించవద్దని టియుడబ్ల్యూజే (ఐజేయు) నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నారాయణపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మార్గదర్శకాలు గతంలో ఉన్న లోపాలను సరిదిద్దే దిశగా రూపొందించబడ్డాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి మరింత బలమైన విధానాలు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని, ఈ అంశంపై టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ స్పష్టమైన సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో అమలులో ఉన్న అక్రెడిటేషన్ జీవోలో ఉర్దూ జర్నలిస్టుల పట్ల వివక్ష, చిన్న పత్రికలపై చిన్న చూపు స్పష్టంగా కనిపించిందని ఆయన గుర్తు చేశారు. ఈ వివక్షతను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలోనే నూతన జీవోలో అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టినట్లు తెలిపారు.నూతన జీవోపై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అసత్యాలను ప్రచారం చేస్తూ, సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మంది విలేకరులకు మాత్రమే వర్తిస్తాయని వక్రీకరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని, వృత్తిపరమైన జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు సమానంగా వర్తిస్తాయని స్పష్టం చేశారు. అవసరమైతే ఈ అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వడానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ చర్యలపై ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రితో ఎప్పటికప్పుడు చర్చించే అవకాశం ఉందని రాష్ట్ర కమిటీ సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ ఉద్దేశాలతో కొందరు శక్తులు జర్నలిస్టులను రెచ్చగొట్టి ఆందోళనలకు ప్రేరేపించడం అత్యంత విచారకరమని వ్యాఖ్యానించారు. జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంతో ఉన్న ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంలా వివక్ష చూపే అవకాశం లేదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించే దిశగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. అంతిమంగా, నూతన జీవోపై పనిగట్టుకుని జరుగుతున్న దుష్ప్రచారాన్ని జర్నలిస్టులు నమ్మవద్దని, వాస్తవాలను గుర్తించి ఐక్యతతో ముందుకు సాగాలని కోయిలకొండ నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### - యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. శనివారం లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ, శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం ఉపసర్పంచ్ రేణయ్యలతో పాటు వార్డ్ సభ్యులను, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సేవలు అందించడం ఒక అదృష్టమని, అందరి భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు సంపూర్ణమైన విశ్వాసంతోనే ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథంపడుతూ కాంగ్రెస్‌బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలరని అన్నారు. గత పాలకుల హాయంలో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు దోహదపడ్డాయని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. గ్రామాల పరిపాలన భాద్యత సర్పంచులకే ఉంటుందని అన్నారు. మరో మూడు ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని గ్రామాలు నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో పరిష్కరించుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, కావేటి వెంకటయ్య, పృథ్వి, యాదయ్య, శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి ప్రజల సమస్యను ప్రభుత్వం పట్టించుకోవాలి

- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి
- దిండి ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిద్దాం
- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- ముంపు నుండి ప్రజలను కాపాడుకుందాం
- బిజెపి నేత తల్లోజు ఆచారి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** ఎర్రవల్లి ప్రజల సమస్యను ప్రభుత్వం పట్టించుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవన్ లో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఎర్రవల్లి గ్రామాన్ని ముంపు నుంచి కాపాడాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వెంకట్ గౌడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాఘవ చారి, మాజీ జైపాల్ యాదవ్, బిజెపి నేత ఆచారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, జేఏసీ సదానందం గౌడ్ మాట్లాడుతూ కరువు పేదరికముతో అల్లాడుతున్న పాలమూరు రైతాంగం దానికి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధుల జలదోపిడి కంటశోకంగా మారిందన్నారు. ఎర్రవల్లి గ్రామం,ఎర్రవెల్లి తండాను ముంపు నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు, డిండి ఎత్తి పోతల పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు .పాలమూరు జిల్లా 14 మంది ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాలమూరు రైతుల హక్కుల కోసం ,నీళ్ల కోసం మాట్లాడాలని,నల్గొండ జరదోపిడిని వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామానికి చెందిన 200 మంది రైతులు, మహిళలు, సిపిఐ పరశురాములు, దుర్గాప్రసాద్, రాజేందర్, రాఘవేందర్ గౌడ్, జంగయ్య, సాంబయ్య గౌడు, విజయ్ గౌడ్, ఏపీ మల్లయ్య, మార్చాల బాలయ్య ,వెంకటయ్య ఎర్రవెల్లి ప్రకాష్ ,ఎర్రవెల్లి శ్రీనివాస్ ,ఎర్రవల్లి నాగయ్య తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర బిజెపిచీఫ్‌ను కలిసిన జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును హైద్రాబాద్ పార్టీ కార్యాల యంలో నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యద ర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, డోకూర్ తిరుపతి రెడ్డి,బలరాం రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయని అభినందిచి రానున్న మున్సిపల్ ,పరిషత్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు పార్టీని బలోపేతం చేయాలని మార్గదర్శనం చేసినట్లు తెలిపారు.

## ఘనంగా జేకే ట్రస్ట్ సన్మాన సభ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహ చారి ఆధ్వర్యంలో శనివారం ఇటీవల మండలంలోని వివిధ గ్రామాలలో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది.మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు, మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పాలకమండలి సభ్యులను మండల కేంద్రానికి ఆహ్వానించి పార్టీలకతీతంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని,ప్రతి గ్రామంలో సర్పంచ్లందరూ ఆయా గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేస్తామని వారు అన్నారు.

## లోకపల్లి తిమ్మప్ప ఆలయానికి రోడ్డు వేయాలి -ఫారెస్ట్ అధికారికి వినతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం లోకపల్లి కలియుగ దైవం లోకపల్లి శ్రీతిమ్మప్ప స్వామి ఆలయానికి అసంపూర్తిగా ఉన్న రొడ్డును వేయాలని గ్రామ సర్పంచ్ చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శనివారం జిల్లా అటవీ అధికారికి వినతి పత్రం సమర్పించారు. లోకపల్లి నారాయణపేట జిల్లా కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి జాతర ఉత్సవాలు 2026 ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగుతాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థమై దేవాలయము కొండ క్రింది భాగం నుండి దేవాలయం వరకు దాదాపు 400 మీటర్లు గల రోడ్డు సౌకర్యము ఇదివరకే భక్తులు ఇచ్చిన కానుకలచే, గ్రామస్తుల కృషితో బిటి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. కానీ దేవాలయము వెనుక భాగంలో అటవీ శాఖ పరిధిలోగల ఈకో పార్క్ పనుల నిమిత్తము భారీ వాహనాలు వెళ్లడం ద్వారా ఆ రోడ్డు మార్గం గుంతలు పడడం ద్వారా స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తులకు గాని, పార్క్ సందర్శనార్థమై వచ్చే ప్రజలకు గాని వాహనా లు కింద పడడం ,మరి కొన్ని వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే స్వామివారి జాతర ఉత్సవాలకు భక్తుల కు



ఆటంకం ఏర్పడకుండా రోడ్డు వేయించాలని డిఎఫ్ఓ కమాలుద్దిన్‌ను కోరారు.అందుకు స్పందించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కమలావుద్దీన్ సానుకూలంగా స్పందించి ప్రస్తుతం రోడ్డు మార్గానపడ్డ గుంతలను పూర్తి చేయడం, దేవాలయము వెనుక సిసి మార్గమును పూర్తి చేయుటకు చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ వార్డు మెంబర్స్ లడ్డి రమేష్, గ్రామ పెద్దలు బండ గుండ పెద్ద రాంరెడ్డి, బోస్లె శ్రీనివాసరావు, వేముల మధుసూదన్ రెడ్డి మరియు గ్రామ యువకులు దేశాయి హరికృష్ణ, వడ్డే రాము పిల్లి వెంకటేష్, రామకృష్ణారెడ్డి, కాశతారక్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాపంగా మారిన అయిజ -రాయచూర్ అంతరాష్ట్ర రహదారి

### - రోడ్డు నిర్మాణన్ని వెంటనే చేపట్టాలి: బిఎస్పీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్. రాజు

**గట్టు సూర్య న్యూస్ :** అయిజ నుండి రాయచుర్ కి వెళ్లే అంత రాష్ట్ర రహదారి దాదాపు రెండు కిలో మీటర్ల వరకు అలాగే వదిలేయడం వలన, రైతులకు చాలా ఇబ్బంది గా మారింది, గత రెండు సంవత్సరల నుండి ఈ రోడ్డు ని పట్టించుకునే నాధుడు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు, రోడ్డు సరిగా లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు, నాయకులు ప్రజా ప్రతి నిధులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నారు కానీ చూసి చూడనట్లుగా వ్యవరిస్తున్నారు,



ఎన్నో ఏండ్లగా పాలకులు ప్రజల వలన ఓట్లు వేయించుకుంటూ గెలుస్తూ, పట్టించుకోవడం లేదు.రోడ్లు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పాలకులు సోయలేదని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్ రాజు అన్నారు,వెంటనే ఈ రోడ్లు వేయకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. వెంటనే పాలకులు దిగివచ్చి రోడ్లను పరిశీలించి ప్రజలకు సౌకర్యవంతంగా రోడ్డు ఉండేలా వెయ్యాలని డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ %+%. సావిత్రమ్మ



**మక్తల్ సూర్య న్యూస్** బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ సావిత్రమ్మ అన్నారు. మండల పరిధిలోని సంగబండ గ్రామం లోఅప్పర్ ప్రైమరీ స్కూల్ లో బాలురు, బాలికలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బాల్య వివాహల, ఎన్విర్నమెంట్ లీగల్ లిట్రేసీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివా హానికి చట్టబద్ధమైన వయసు అమ్మా యిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయా లని సూచించారు. ఈ వయసు రాకముందే పెళ్లి చేసుకోవడం చట్ట విరుద్ధం, సురక్షితం కాదని, ఇది అనేక సమస్యలైన మానసిక, శారీరిక ఆరోగ్యం కలలను సాకారం చేసుకోలేకపోవడం, నిరక్షరాస్యత నిరు ద్యోగం పెరిగిపోవడం, కేరీర్ అం శాలు తగ్గి పోవడం లాంటి సమస్యలకు దారి తీయవచ్చునని న్యాయ విజ్ఞాన సదస్సులో అన్నారు. మీ స్నేహితులు,తోటి విద్యార్థులు లేదా మీ గ్రామంలోని పిల్లలు ఎవరైన చట్టబద్ధ వయసు రాకముందు పెళ్లికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిస్తే దయచేసి గళం విప్పండి మీరు సమాచారం తెలియజేయాలని అనుకుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేయాలన్నారు. మన మందరం కలిసి నారాయణపేటను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలమన్నారు. అబ్బాయి అమ్మా యిలు బాగా చదువుకొని పెద్ద కలలు కనే సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే జిల్లాగా నారాయణపేట ను మారుద్దాం అని ప్రతి విద్యార్థిచే ప్రతిజ్ఞ చేయించారు. నేను ఎల్లప్పుడూ బాల్య వివాహా నికి వ్యతిరేకంగా నిలబడతాను, నేను దాన్ని ఎప్పుడు సమర్థించను లేదా మౌనంగాఉండను, నేను నా స్నేహితుల హక్కులు, కళలను రక్షిస్తాను అని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థి ని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** ప్రయాణికులు దొంగతనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట బస్టాండ్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారంప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బస్టాండ్ లో బస్ కొరకు వెయిట్ చేస్తుంటే తమ విలువైన వస్తువులు బ్యాగులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా తినుబండారాలు ఇస్తే తీసుకోరాదని మాటలు కలిపి దొంగతనాలకు పాల్పడుతుంటారని తగు జాగ్రత్తలు పాటిం చాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్100 ఫోన్ చేయాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింకులు, ఓటీపీలు ఇతరులకు ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని



సూచించారు. అలాగే వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ హెల్మెట్, సీటుబెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అవగాహన కల్పించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీవాసులకు తాగునీరు ఇబ్బందులను తొలగించిన సూర్యచంద్ర పౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీలో గత కొంత నెలల నుంచి కాలనీ వాసులు తీవ్ర నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి గ్రామ సర్పంచ్ చెన్నయ్య వారి దృష్టికి బి సి. కాలనీ వాసుల తరుపున కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు ఇంచార్జి పొలెమోని రామకృష్ణ తీసుకెళ్లడం జరిగింది.ఈ విషయంపై వెంటనే స్పందించి సూర్య చంద్ర ఫౌండేషన్ అక్కడ వున్న బోర్ పంపు మరియు మోటారు పైప్ ను కొత్తవి తెప్పించి మరమ్మత్తులు చేయించి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, మరికల్ మండల నాయకుల ఆధ్వర్యంలో బోర్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా బి. సి. కాలనీ వాసులు నీటి కొరతను తీర్చినందులకు గాను ఆనందం వ్యక్త పరుస్తూ సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత,జిల్లా కాంగ్రెస్ నాయకులుసూర్య మోహన్ రెడ్డి సర్పంచ్ చెన్నయ్యని.ఉప సర్పంచ్ ఖాజాని.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను బీసీ కాలనీ వాసులు శాలువాలతో సన్మానించడం జరగింది.

## 'విమర్శలు కావు -అభివృద్ధిపై ధ్యాస ఉంచండి" - బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**అమరచింత, సూర్య న్యూస్:** మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయకుండా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లపై మంత్రి వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఖండిస్తూ బిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా నాయకులు ఎం. నరేష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్. ఏ. రాజు లు మాట్లాడారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ లోని నరేష్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఏమాత్రం అభివృద్ధిని చేయకుండా బి ఆర్ ఎస్ నాయకులపై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యలను, అభివృద్ధిపై ధ్యాస కాంగ్రెస్కు లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని వివరించారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అవినీతి, భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే తప్ప అభివృద్ధిపై ఆకాంక్షలేని మంత్రులకు మాజీ ముఖ్యమంత్రి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం కాదు అభివృద్ధి చేయండి అని వారు



కాంగ్రెస్ నాయకులకు సూచించారు. అమరచింత మున్సిపాలిటీలో గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు నిర్మించిన కాంగ్రెస్ నాయకులకు కనపడడం లేదా అని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు నిధులను మంజూరు చేశామని వట్టి అబద్ధాలే చెబుతున్నారు కానీ పనులను చేపట్టడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తిగా వైపల్యం చెందారని ధ్వజమెత్తారు. మక్తల్ నియోజకవర్గం, అమరచింత మునిసిపాలిటీని అభివృద్ధి చేసేందుకు గాను కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సుజేందర్, అబ్రహం, రాజ్ కుమార్, షంషీర్, ఏబి నిస్సార్, బాలరాజు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలి



**కోడేరు, సూర్యన్యూస్:** ప్రతిఒక్కరూ న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో శనివారం న్యాయ సలహాలు - అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు అనుభవజ్ఞులైన లాయర్లు హాజరై ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందించారు. ఈ సదస్సు ద్వారా గ్రామ ప్రజలు తమకు ఎదురయ్యే న్యాయ సమస్యలు, హక్కులు, బాధ్యతలు మరియు చట్టపరమైన పరిష్కారాల గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా పేదలు, మహిళలు, రైతులు మరియు యువతన్యాయ సలహాలపై అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దుల గండ్ల ప్రభాకర్ (జాను), జడ్జ్ శ్రవణ్య, న్యాయవాదులు మోహన్ లాల్, చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ విష్ణు, జిపిఓ ప్రశాంత్, ఎండి.మాసు %శీ%, మబ్బు కుమార్, నాగేంద్రం, బొక్కలయ్య, యండి.మాలిక్, ఎండి పాషా, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణకు మందులు పంపిణీ జీవాల్లో ఎదుగుదల



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం కొప్పు నూరు గ్రామంలో కొప్పునూరు గొర్రె లు%-%మేకలకు కుప్పునూరు సామూహిక ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,పశు సంవర్ధక శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ మాట్లాడుతూ, నట్టల నివారణ మందులు త్రాపించడం వల్ల గొర్రెలు, మేకలలో జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు బరువు పెరుగుదల, పాల ఉత్పత్తి పెరుగుదల, వ్యాధుల నిరోధక శక్తి బలపడుతుందని తెలిపారు. నట్టల వల్ల కలిగే రక్తహీనత, బలహీనత వంటి సమస్యలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు బీచుపల్లి యాదవ్, చక్రి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కే సి రెడ్డి, జంగ వెంకటయ్య, వడ్డేమాన్ కుర్మయ్య, వడ్డేమాన్ విష్ణు వర్మ, వడ్డేమాన్ విజయ్,గొర్రెల కాపరులుమరియుప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతో గొర్రెల మేకల పెంపకదారులకు ఆర్థిక భరోసా

### - మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ కుమార్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు చేపట్టిన ఉచిత కార్యక్రమంలో భాగంగా శనివారం రాయిచెడ్, పెరటివానిపల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచి జగత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి జి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నట్టల నివారణ ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ మూడు గ్రామాల్లో గొర్రెలు, మేకలను కలిపి మొత్తం 3,198 జీవాలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత కార్యక్రమంతో గొర్రెల మేకల పెంపకదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెవిఓ శ్రీను, ఓఎస్ హబీబ్, గోపాలమిత్రులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని జనుంపల్లి పల్లి గ్రామానికి చెందిన మాల శీను (38) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మహిపాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోస్వచ్ఛత పక్వాడా అవగాహనసదస్సు



**మదనపురం సూర్య:** మదనపురం మండలకేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం మహబూబ్‌నగర్%-×% ఆధ్వర్యంలో స్వచ్ఛత పఖ్వాడా (16%-%31 డిసెంబర్, 2025) కార్యక్రమంలో భాగంగా 27.12.2025 నాడు శంకరంపేట గ్రామంలో స్వచ్ఛత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ ఆధారిత శుభ్రత డ్రైవ్ అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛత పఖ్వాడా నిర్వహణ లక్ష్యం, గ్రామ స్థాయిలో పరిశుభ్రత ప్రాముఖ్యత, చెత్తను సరైన విధంగా నిర్వహించడం, వ్యవసాయ వ్యర్థాలను పునర్వినియోగం చేయడం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సరళా సాగర్ పరిసరాలను శుభ్రపరిచి, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను సేకరించి సరైన విధంగా తొలగించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, పరిశుభ్రతను ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కె వికె శాస్త్రవేత్త ఆర్.అనిత, శ్రీనివాస్ అకౌంటెంట్, నాగేందర్ సపోర్టింగ్ స్టాఫ్ , వెంకటేష్ పంచాయతీ సెక్రెటరీ, కె. స్వాతి ఉపాధ్యాయురాలు, బుచ్చమ్మ అంగన్వాడి టీచర్ ఉపసర్పంచ్, శ్రవణ్ కుమార్ , గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## నర్సరీ పనుల పర్యవేక్షణ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ సురేష్ మరియు ఏపీవో నాగరాజు నర్సరీ పనులను పర్యవేక్షించారు. నర్సరీ కేంద్రంలోని మొక్కలను పరిశీలించారు. అదేవిధంగా రాబోయే సీజన్ వరకు మరికొన్ని కొత్త మొక్కలను నాటేందుకుగాను చర్యలు తీసుకునేందుకుగాను సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

## తాడిపర్తిలో చేప పిల్లల పంపిణీ



**గోపాలపేట సూర్య :** తాడిపర్తి గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేపల పంపిణీ కార్యక్రమా న్ని చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న చెరువులో సర్పంచ్ పేరి లోకా రెడ్డి ఉప సర్పంచ్ దేశి రామచంద్రయ్య జిల్లా మత్స్య సహకార సంఘం గౌరవ సలహాదారులు పుట్ట బాలరాజు చేపలు వదిలారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ పుట్టపాకుల శంకర్ ముందేకోటి చంద్రయ్య పుట్టపాకుల చిన్నయ్య పుట్టపాకల రాములు తదితరులు ఉన్నారు

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దైవనామ స్మరణ ఎల్లప్పుడూ ఉంటేనే వారి జీవనం సాఫీగా ఉంటుందని దైవచింతనలేని మానవునికి ఆందోళనలు మానసిక ప్రశాంతత లేకపోవడం జరుగుతుందని నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. శనివారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు శ్రీ వేంకటేశ్వర తత్వాన్ని గురించి వివరించారు. ప్రతిరోజు నిత్య కర్మలలో పూజాదికాలు దైవ నామ స్మరణ అలవాటుగా చేసుకోవాలని అప్పుడే వారి జీవనం మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అనంతరం ఈవో సత్య చంద్రారెడ్డి స్వామీజీకి సన్మానించారు. పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మధుసూదనాచార్య, రవి, చంద్రశేఖర రావు మధుసూదన్ రెడ్డి పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి బాబురావు వెంకోబరావు నరేందర్ భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికలో నిలబడిన యాదవ సోదరులకు సన్మాన కార్యక్రమం

### - అఖిల భారత రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువిర్ యాదవ్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** అఖిలభారత యాదవ మహాసభ జిల్లా శాఖ తరపున శనివారం జిల్లా అధ్యక్షులు జిబాలప్ప యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో నూతనంగా ఎన్నికల బరిలో నిలబడిన మన యాదవ బంధు మిత్రులందరికీ ( గెలిచిన ఓడిన )అందరికీ సన్మాన సభ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది ఈ సమావేశంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు బాలప్ప యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్ జిల్లా కోశాధికారి గోపాల్ యాదవ్ మినస్పురం కేశవులు శాసమ్మల బాలప్ప దత్తు యాదవ్ రమేష్ యాదవ్ , పట్టణ అధ్యక్షులు చిన్నయ్య యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు యాదవ్ యువత పట్టణ అధ్యక్షులు మణి వర్ధన్ యాదవ్ అంజయ్య యాదవ్ పాల్గొన్నారు

## సగర సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**గద్వాల సూర్య ప్రతినిధి :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు సగర సంగం జిల్లా నాయకులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి తేదీ 4-1-2026 నాడు జరిగే సగర సంఘం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 252ను వెంటనే రద్దు చేయాలి-కలెక్టరేట్ వద్ద టీ యు డబ్ల్యూ జె (హెచ్ -143) నిరసన ధర్నా



**గద్వాల సూర్య ప్రతినిధి:** జర్నలిస్టుల్లో విభజనకు దారితీస్తోందని ఆరోపణలు ఎదుర్కొంటున్న జీవో నెం.252ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యు డబ్ల్యూ జె - హెచ్ 143) ఆధ్వర్యంలో శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా జరిగింది. కొత్త అక్రిడేషన్ పాలసీ వల్ల అర్హులైన జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసి, జీవో 252ను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు

### - మక్తల్ యస్ ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపియస్ ఆదేశాల మేరకు మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శనివారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు నరేష్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలి ముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరిపోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్‌టిఆర్ కళాశాలలో వీర్ బాల్ దివస్ నిర్వహణ




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** గురు గోబింద్ సింగ్ జీ కుమారులు అయిన సాహిబ్‌జాదాల అతి చిన్న వయసులో చేసిన వీర త్యాగం మరియు ధైర్యాన్ని స్మరించుకుంటూ ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (ఆటానమస్), మహబూబ్‌నగర్‌లో శనివారం వీర్‌బాల్ దివస్‌నుఘనంగానిర్వహించారు. విద్యార్థుల్లో ధైర్యం, దేశభక్తి మరియు నైతిక బలాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం. వీర్ బాల్ దివస్ చారిత్రక ప్రాముఖ్యతను వివరి స్తూ ప్రారంభమైన ఈకార్యక్రమంలో సాహిబ్‌జాదా బాబాజోరావర్‌సింగ్‌జీ మరియు సాహిబ్‌జాదా బాబా ఫతేసింగ్‌జీల ప్రేరణాత్మక వీరమరణాన్ని ప్రస్తా వించారు. అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి సత్యం, న్యాయం మరియు ధర్మ ం కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిలబడాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ప్రసంగాలు మరియు చర్చల ద్వారా ఉత్సాహంగా పాల్గొని వీరత్వం, త్యాగ భావనలను ప్రతిబింబించారు. యువ వీరమరణ శూరుల జీవితాల నుండి ప్రేరణ పొందుతూ నైతిక విలువలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని అన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రం



**పాలమూరు సూర్య న్యూస్:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుం టే ఆందోళనలు తీవ్రం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి హెచ్చరించారు.తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్లో లెప్రసీ సర్వే, పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ విధులకు డబ్బులు చెల్లించాలని, కనీస వేతనం 18000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయకపోతే హైదరాబాద్ నగరాన్ని ముట్టడిస్తారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు వరదగాలన్న, కోశాధికారి బి. చంద్రకాంత్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. హనుమంతు,ఆశా యూనియన్ జిల్లా నాయకులు సావిత్రి, హైమావతి, నిర్మల ,నర్సమ్మ, అమృత ,శశికళ పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందు పంపిణీ



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల మందు వేయడం జరిగింది. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భగవంతు రెడ్డి ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం తోపాటు పశు పోషణ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నరేందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలేల వెంకన్న గౌడ్, ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, మహమ్మద్ బాబ్రీ, కుమ్మరి సత్తెమ్మ,సాయప్ప తదితరులు పాల్గొన్నారు

## నారాయణపేట ఇన్చార్జి కలెక్టర్ గా ప్రతీక్ జైన్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎఫ్ఏసి కలెక్టర్గా ప్రతీక్ జైన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2026 జనవరి 11 వరకు లాంగ్ లీవ్ పెట్టడంతో జిల్లా ఇంచార్జీ కలెక్టర్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సీ.ఎస్. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల జనవరి 11 వరకు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ గా ప్రతీక్ జైన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## వాల్మీకులు సమాజ గమనాన్ని మార్చే శక్తిగా ఎదగాలి : బాసు హనుమంతు నాయుడు



**గద్వాల సూర్యప్రతినిధి:** శనివారం గద్వాల పట్టణంలోని నల్లకుంట కాలనీలో వాల్మీకి భవన్ నందు వాల్మీకి మరియు వాల్మీకి ఉద్యోగ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన వాల్మీకి సర్పంచ్లను ఉప సర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు మరియు కర్ణాటక రాష్ట్రం రాయచూరు రూరల్ ఎమ్మెల్యే బసన్ గౌడ పాల్గొన్నారు. వీరిని వాల్మీకి సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సర్పంచులకు,ఉప సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం లాగానే తెలంగాణలో కూడా వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని బసనగౌడ దద్దల్, బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అవసరమైన భవిష్యత్ కార్యాచరణను చర్చించారు. అంతక ముందు, రాయచూరు రూరల్ ఎమ్మెల్యేని స్వాగతం పలికి,జములమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకిలు కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా,సమాజ గమనాన్ని మార్చే శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నప్పుడే మన హక్కులను సాధించుకోగలమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ,కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోని వాల్మీకి సోదరుల మధ్య ఉన్న బంధం వెలకట్టలేనిదని,అందరూ ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వాల్మీకి యువత విద్యతోపాటు రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి వాల్మీకి సంఘాలను బలపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. అదేవిధంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి నాయకులు, జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

**- నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల సూర్య ప్రతినిధి :** జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీటి.శ్రీనివాసరావు ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయేసంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ చ్కెనా మంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చ్కెనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మంజాను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చ్కెనా మంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చ్కెనా మంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చ్కెనా మంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

## శివ స్వాములను కించపరిచేలా మాట్లాడిన ఉపాధ్యాయుడు

**- సస్పెండ్ చేయాలని హిందూ సంఘాల డిమాండ్ రాస్తారోకో**



**నాగర్ కర్నూల్/తిమ్మాజిపేట్, సూర్య న్యూస్:** తిమ్మాజీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శివ మాల ధరించి పాఠశాలకు వెల్లి న విద్యార్థులను “ఈ వేషం ఏమి వేసుకు వచ్చారు” అని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు జంగయ్య శివమాలను హిందువులను కించపరిచేలా మాట్లాడాడు అని శనివారం రోజు తిమ్మాజిపేట మండల కేంద్రంలోని పాఠశాల ముందు హిందూ సంఘాలు అయ్యప్ప స్వాములు శివ స్వాములు వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాస్తారోకో నిర్వహించి ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అలా ఎలా మాట్లాడారు అని అడగడానికి వెళ్లిన పలువురు గ్రామస్తులతో క్షమాపణలు చెప్పాలని అడగగా చెప్పకపోగా ఏం చేసుకుంటారో చేసుకోపోండి అనడంతో గ్రామస్తులు యువకులు హిందూ సంఘాలు ఆధ్వర్యంలో పాఠశాల ముందు ప్రధాన రహదారి మీద రాస్తారోకో నిర్వహించారు హిందువుల మనోభావాలు కించపరిచేలా మాట్లాడిన ఉపాధ్యాయుడు జంగయ్యను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం ఫ్యాషన్ అయిపోయింది అంటూ అక్కడికి చేరుకున్న రాజకీయ నాయకులు హిందూ సంఘాల నాయకులు వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుడు అలా హిందువుల మనోభావాలను కించపరిచేలా శివ స్వాములను కించపరిచిన మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. దాదాపు గంటకు పైగా గంటకు పైగా ప్రధాన రహదారిపై బైఠాయించి ఉపాధ్యాయుడు జంగయ్యను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సమన్వయం పాటించాలని సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించ వద్దనిరోడ్డుపై బైటాయించిన స్వాములను హిందూ సంఘాల నాయకులను శాంతపరిచి ఎంఈఓ సమక్షంలో ఉపాధ్యాయునితో మాట్లాడి సమస్య పరిష్కారం చేసుకోవాలని సూచించారు. పోలీసుల హామీతో ఎంఈఓ సమక్షంలో ఉపాధ్యాయునీతో గ్రామస్తులు మాట్లాడి అలా మాట్లాడడం తప్పని నిలదీయడంతో తన వల్ల తప్పు జరిగిందని తనను క్షమించాలని గ్రామస్తులు శివ స్వాములు అయ్యప్ప స్వాములు సమక్షంలో జంగయ్య అనే ఉపాధ్యాయుడు క్షమాపణలు కోరడంతో సమస్య సద్దుమణిగింది. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు చేపట్టారు రాదని అలా హిందువులను కించపరిచేలా మాట్లాడకూడదని ఉపాధ్యాయునికి అందరూ హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

**- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త దండు స్వామి కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డా.లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం ఆయన మండల పరిధిలోని చౌదూర్, కొల్లూరు, మొరంబాయి, కొండాపూర్ గ్రామాలలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో సర్పంచులుగా గెలుపొందిన చౌదూర్ సర్పంచ్ సునీత ఆంజనేయులును, కొల్లూరు సర్పంచ్ సేవియా నాయక్ ను,ధర్పల్లి సర్పంచ్ బాలకిష్టమ్మ రాములును,కొండాపూర్ సర్పంచ్ రాఘవేందర్ ను,రుద్రారం సర్పంచ్ రవీందర్ ను,కాకర్లపహాడ్ సర్పంచ్ బాలయ్య,ఉప సర్పంచ్ అంబేద్కర్ ను ఆయన అభినందిస్తూ సన్మానించారు.తదనంతరం కాకర్లపహాడ్ దండు స్వామి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరమని,బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, స్వామి కుటుంబీకులు అధైర్యపడొద్దని,ఆయన అన్నారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనంతయ్య,మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ మెండే లక్ష్మయ్య,నాగిరెడ్డి,ప్రతాప్,గండు చెన్నయ్య,మాజీ సర్పంచులు చెన్నరెడ్డిపల్లి యాదయ్య,రుద్రారం కృష్ణయ్య గౌడ్,కొండాపూర్ యాదయ్య,సిద్ధోటం నర్సింలు,మాజీ మైసమ్మ చైర్మన్ కృష్ణయ్య, సంజీవరెడ్డి,మెండే శ్రీను,తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## సొంతింటి కలను సహకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**కొత్తకోట సూర్య న్యూస్.** మున్సిపాలిటీ కేంద్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన 35 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, బోయేజ్, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసి సభ్యులు డాక్టర్ పి జె బాబు, కొత్తకోట మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

### - సర్పంచ్ అంకు నారమ్మ గోపాల్



**వంగూరు సూర్యన్యూస్.** మండలంలోని పోల్కంపల్లి గ్రామసర్పంచ్ అంకునారమ్మ గెలిచిన వెంటనే మంచినీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించారు. శనివారంగ్రామంలో ఎంతో కాలంగా నీటి సమస్య గా ఉన్నా ఐదవ వార్డు దుర్గామాత దగ్గర గల బోరుకు కొత్త మోటర్ బిగించి గేటు వాల్‌ను రిపేరు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అంకునారమ్మ మాట్లాడుతూ గ్రామప్రజలసమస్యలను తీర్చడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని గ్రామంలో ఏసమస్య వచ్చిన పార్టీలకు అతీతంగా పరిష్కారం చేసుకుందా మన్నారు. ఎన్నిసమయంలోనే రాజకీయాలు ఉంటాయని ఆతర్వాత అందరం కలిపి గ్రామ అభివృద్ధిలోపాలు పంచుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల అరుణ పరశురాములు వార్డు సభ్యులు రంగినేని సుగుణమ్మ రవి తాడెం రేణుక రవి మీసాల శివ గ్రామస్తులు భాస్కర్ రెడ్డి అంకు ఎల్లయ్య రాజు పుప్పాల రవీందర్ బండపల్లి గోపాల్ సుర్వి కురుమయ్య భోజరాజు కాశీనాథం అంకు వెంకటయ్య జూపల్లి శ్రావణ్ మెకానిక్నరేంద్రగ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు



**తెలకపల్లి సూర్య న్యూస్:** మండల కేంద్రం వివిధ వార్డుల్లో ఎంతో కాలంగా నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఇటీవల కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులు చొరవ తీసుకుంటున్నారు, వార్డుల్లో ఇళ్ల మధ్య నెలకొన్న కంపచెట్ల తొలగింపు పారిశుద్ధ్య కార్యక్రమాలు నాలుగు రోజులుగా ముమ్మరం చేశారు, సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శ్రీను సహకారంతో 14 వార్డుల్లో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు, వీధిలైట్ల ఏర్పాటు, మురుగునీటి కాలువల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీ నివారణ చర్యలు తదితరాలు కొనసాగిస్తున్నారు, వార్డు సభ్యులు మల్లేష్, శ్రీను, స్వప్న, మక్సుద్, ప్రవళిక, చిట్టెమ్మ, భాగ్యలక్ష్మి, చిన్న, ఎల్లస్వామి, తదితరులు సమస్యల పరిష్కారంలో తూర్పుగా ముందుకు సాగుతున్నారు.



## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







**కల్వకుర్తి సూర్యన్యూస్:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 26, 27 తేదీలలో విభాగ్ స్థాయి ఖేల్‌కుద్ క్రీడా పోటీలు నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. విద్యార్థులు నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు, సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ భావాలు కలిగిన పాఠశాలలో విద్యాభ్యా సం చేయడం విద్యార్థులకు అదృష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, విద్యతోనే పేదరిక నిర్మూల సాధ్యమని ఎమ్మెల్యే సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ తాను శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చదవడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నా రు, పాలమూరు విభాగ్ ఉపాధ్యక్షులు మద్ది అనంత రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందు తాయని పేర్కొన్నారు. ఈ విభాగ్ స్థాయి క్రీడా పోటీలలో సుమారు 650 మంది విద్యార్థినీ–విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమ తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, పాలమూరు విభాగ్ శైక్షానిక్ ప్రముఖ్ కందే కృష్ణమోహన్, నాయకులు ఆనంద్ కుమార్, బండెల రామచంద్రారెడ్డి, విజయేందర్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, గోరేటి శ్రీను, చంద్రకాంత్ రెడ్డి, భూపతిరెడ్డి, బాలు నాయక్, వెంకటేష్, పాఠశాల ప్రబంధకారిణి సభ్యు లు, సమితి సభ్యులు, పాఠశాల ఆచార్య–మాతాజీలు, విద్యార్థులు ఉన్నారు.

## పదేళ్లు కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం చేస్తాం

- పాత కమిటీ అధ్యక్షుల పదవీకాలం ముగుస్తోంది
- జనవరి మొదటి వారంలో కొత్త వాళ్ళని నియమిస్తాం
- రాష్ట్ర మత్స కార్పొరేషన్ చైర్మన్, వనపర్తి జిల్లా అబ్జర్వర్ మెట్టు సాయి కుమార్



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కోసం గడిచిన పదేళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ...గత ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు ఎదుర్కొని, అనేక హింసలకు గురికాబడిన కార్యకర్తలకు ఊరట కలుగుతుందని.. పార్టీ జెండాను నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు 90% న్యాయం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మత్స కార్పొరేషన్ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్ అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో నియమించిన కాంగ్రెస్ పార్టీ కమిటీలు (గ్రామ, మండల, పట్టణ స్థాయిలో ఉన్న అధ్యక్షులను) ఎస్సీ, బీసీ, మైనార్టీ, వికలాంగుల, కార్మిక, వ్యవసాయ పలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పదవీకాలం దగ్గర పడడంతో వారి పదవులు రద్దవుతున్నట్లు ఆయన తెలిపారు.త్వరలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని మంత్రుల,ఎమ్మెల్యేల, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల సమక్షంలో వారి పదవుల స్థానంలో జనవరి మొదటి వారంలో ప్రజల కోసం పనిచేసే వారికి పట్టణ, మండల, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు విభాగాలను నూతనంగా ఎన్నుకొని ప్రకటిస్తామన్నారు. పదవులు కొన్నే ఉంటాయి...ఆశించే వాళ్ళు చాలే ఉంటారని,నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడు వారి స్థానం పదిలంగా ఉంటుందన్నారు.చాలా మటుకు కాంగ్రెస్ పార్టీలో పైరవీల వ్యవస్థ ఉండదన్నారు. క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరైనా కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చే నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. అధిష్టానం ఏది చెప్పిన రాజ్యాంగబద్ధంగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, బీసీ ,మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంది తప్ప... స్వలాభాల కోసం పనిచేయదు అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ పోరులేదని పనిచేసే వాళ్ళందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, పీసీసీ డేలీగేట్ శంకర్ ప్రసాద్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షులు రాజేందర్ ప్రసాద్ యాదవ్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మీ, జిల్లా కాంగ్రెస్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, పసుపుల తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే రాములు, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, బి. కృష్ణ, కోళ్ల వెంకటేష్ , ఎండి బాబా, దివాకర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గణేష్, ఎన్ ఎస్ యుఐ రోహిత్, మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు జయకర్ నూతన సర్పంచులు త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## లోకాయపల్లి గోపాలస్వామి గుడిలో గుడి కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్ కుమారి వీణకు ఘన సన్మానం



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట పట్టణంలోని గోపాల్పేట వీధిలో వసుందర ఎస్ శ్రీనివాస్ దంపతులకు పుట్టి తన జీవితంలో గ్రూప్ వన్ పరీక్షల్లో ర్యాంక్ సాధించి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో జాయిన్ విధులు నిర్వహిస్తున్న ఎస్‌వీణ శ్రీనివాసును శనివారం లోకాయపల్లి గోపాల స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేయించి ఆమెను శాలువతో గుడి కమిటీ సభ్యులు సత్కరించారు. అతి చిన్న స్థాయి నుండి అత్యున్నత స్థాయిని అడుగుపెట్టిన వీణతన తోటి బడుగు బలహీన వర్గాలకు సేవ చేసే అవకాశాన్ని ఈ ఉద్యోగం ద్వారా ఉపయోగించుకొని ఆ గోపాలకృష్ణుని ఆశీర్వాదంతో తన జీవితంలో మరిన్ని అత్యంత స్థానాలను సాధించి జీవితంలో స్థిరపడాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ కోరుకున్నారు కార్యక్రమంలో గుడి పూజారి సూర్యనారాయణ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కోశాధికారి గోపాల్ యాదవ్ జిల్లా ఉప కోశాధికారి డబ్బా దత్తు యాదవ్ పట్టణ అధ్యక్షప్రధాన కార్యదర్శులు చిన్నయ్య యాదవ్, చెన్నకేశవులు యాదవ్ కొండ తదితరులు పాల్గొన్నారు

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757